WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epaperteluguyothidaily.in
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 116 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | శనివారం 5 సెప్టెంబర్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

TJ99 NEWS అనుక్షణం జనం కోసం

విలేకరులు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రంచగలరు
సెల్ : 97009 59506

## ఒవైసీ సోదరులు దేశ భక్తులు
# ఎలా అవుతారు..?



- భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు
- 'వందేమాతరం ఆలపించని వారు దేశభక్తులు ఎలా అవుతారో ముఖ్యమంత్రి చెప్పాలి
- అసలు దేశభక్తి సర్టిఫికెట్ ఇవ్వడానికి రేవంత్‌రెడ్డి ఎవరు?
- అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి మద్దతునిచ్చే అసదుద్దీన్ ఒవైసీ.. కొత్తగా రేవంత్ రెడ్డికి మద్దతు ఇస్తున్నాం అనడం విడ్డూరంగా ఉంది.

హైదరాబాద్

ఒవైసీ సోదరులు దేశ భక్తులు ఎలా అవుతారని సీఎం రేవంత్ రెడ్డిని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు ప్రశ్నించారు. భాజపా జాతీయ కోఆర్డినేటర్‌గా నియమితులైన విష్ణువర్ధన్ రెడ్డి ఆత్మీయ సత్కార సభకు రామ చందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. "వందేమాతరం ఆలపించని వారు దేశభక్తులు ఎలా అవుతారో ముఖ్యమంత్రి చెప్పాలి. అసలు దేశభక్తి సర్టిఫికెట్ ఇవ్వడానికి రేవంత్‌రెడ్డి ఎవరు? అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి మద్దతునిచ్చే అసదుద్దీన్ ఒవైసీ.. కొత్తగా రేవంత్ రెడ్డికి మద్దతు ఇస్తున్నాం అనడం విడ్డూరంగా ఉంది.



## జంతర్ మంతర్ నిరసనకారులపై పోలీసుల దాడి బాధాకరం

- సుప్రీంకోర్టు జడ్జి
- జంతర్ మంతర్ ఘటనపై సుప్రీంకోర్టు జడ్జి భుయాన్ స్పందన
- పోలీసుల చర్యలు దిగ్భ్రాంతి కలిగించాయని వ్యాఖ్య
- 'నిరసనకారులు, ప్రదర్శనకారులపై పోలీస్ యువ అధికారులు దాడి చేయడం బాధాకరమైన విషయం

## నిర్మాణాల నాణ్యతలో
# రాజీపడొద్దు

- కొడంగల్‌లో పలు అభివృద్ధి పనులు పరిశీలించిన సీఎం
- కొడంగల్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన
- మద్దూరులో, హకీంపేట, దౌల్తాబాద్‌లో అభివృద్ధి పనుల పరిశీలన
- భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిర్మాణాలు ఉండాలని సూచించిన సీఎం



హైదరాబాద్

కొడంగల్‌ను అభివృద్ధి బాట పట్టించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ దిశగా ముందుకెళ్తున్నారు. అధికారులతో నిరంతర పర్యవేక్షణతో పాటు సీఎం సైతం వరుస పర్యటనలతో పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. మొదట నారాయణపేట జిల్లా మద్దూరు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి నిర్మాణంలో ఉన్న డిగ్రీ కళాశాలను పరిశీలించారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అక్కడి నుంచి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను పరిశీలించిన ముఖ్యమంత్రి నిర్మాణం

- జలాశయాల్లో తగినంత నీళ్లు లేవు, పొదుపుగా వాడుకోండి
- తెలుగు రాష్ట్రాలకు కేఆర్ఎంబీ సూచన
- పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదల నియంత్రించాలన్న కేఆర్ఎంబీ
- రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలను పరిగణలోకి తీసుకోవాలన్న కేఆర్ఎం


## విద్యుత్ ఉత్పత్తి కోసమే నీటిని
# విడుదల చేయొద్దు




## నేపాల్ వరద బాధితులకు అండగా కేంద్రం



- మృతదేహాల గుర్తింపునకు డీఎన్ఏ పరీక్షల సాయం
- నేపాల్ వరదల్లో గల్లంతైన వారి కోసం భారత్ కీలక నిర్ణయం
- బాధితుల సమీప బంధువులకు ఉచితంగా డీఎన్ఏ ప్రొఫైలింగ్
- కేంద్ర, రాష్ట్ర ఫోరెన్సిక్ ల్యాబ్‌ల సేవలు అందుబాటులోకి
- గుర్తుతెలియని మృతదేహాలతో డీఎన్ఏ సరిపోల్చే అవకాశం



## జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం
# విజయవంతం

- జియోసింక్రోనస్ కక్ష్యలోకి దేశ మొట్టమొదటి ఇమేజింగ్ శాటిలైట్
- ఈవోఎస్-05 ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్
- ఈవోఎస్-05ను జియోసింక్రోనస్ కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ఇస్రో
- శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగం

## మంత్రుల్లో
# కొత్త టెన్షన్!

- మంత్రిమండలి మార్పులు, చేర్పులపై ఉత్కంఠ
- మరోసారి ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్ఠానంతో చర్చించనున్నట్లు సమాచారం
- జరగబోయేది కేబినెట్ విస్తరణా? శాఖల మార్పులా? లేదంటే మొత్తం ప్రక్షాళనా?
- కొండా సురేఖ బర్తరఫ్ నేపథ్యంలో కాంగ్రెస్ రాజకీయం మరింత వేడెక్కింది.
- కొందరు మంత్రుల శాఖలు మార్చే అవకాశం ఉందన్న ప్రచారం జోరందుకుంది.



హైదరాబాద్


తెలంగాణ మంత్రిమండలి మార్పులు, చేర్పులపై ఉత్కంఠ కొనసాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్ఠానంతో చర్చించనున్నట్లు సమాచారం. దీంతో జరగబోయేది కేబినెట్ విస్తరణా? శాఖల మార్పులా? లేదంటే మొత్తం ప్రక్షాళనా? అనే ఉత్కంఠ మొదలైంది. ఏ క్షణం ఏం జరుగుతుందోననే టెన్షన్‌లో ఇటు మంత్రులు.. అటు ఆశావహులు కనిపిస్తున్నారు. కొండా సురేఖ బర్తరఫ్ నేపథ్యంలో కాంగ్రెస్ రాజకీయం మరింత వేడెక్కింది. ఈ ఎపిసోడ్‌పై మూడ్ ఆఫ్ ఎమ్మెల్యేల నివేదికకు సీఎం రేవంత్



## ఢిల్లీని ముంచెత్తిన కుండపోత వర్షం..

- జలదిగ్బంధంలో ఎయిర్‌పోర్ట్
- దేశ రాజధానిలో భారీ వర్షపాతం నమోదు
- విమాన సేవలకు తీవ్ర అంతరాయం, 400కు పైగా ఫ్లైట్స్ ఆలస్యం
- 9 విమానాలను జైపూర్, లక్నో, అహ్మదాబాద్‌కు దారి మళ్లింపు
- ప్రయాణికులకు హెచ్చరికలు జారీ చేసిన ఇండిగో, ఎయిర్ ఇండియా
- ఢిల్లీకి రెడ్ అలర్ట్ ప్రకటించిన భారత వాతావరణ శాఖ

# చిరునోముల ఎస్సీ కాలనీ అంగన్వాడీ 2లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు...





అంగన్వాడీ టీచర్ ఉష ఆధ్వర్యంలో అలరించిన చిన్నారుల కృష్ణ, రాధ వేషధారణలు...
కన్నులపండువగా సాగిన కృష్ణాష్టమి వేడుకలు,
ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు..

బోనకల్ ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 04 తెలుగు జ్యోతి ప్రతినిధి;

చిరునోముల ఎస్సీ కాలనీలోని అంగన్వాడీ కేంద్రం-2లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ ఉష పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధాదేవి, గోపికల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.?ఈ సందర్భంగా టీచర్ ఉష మాట్లాడుతూ...మన సంస్కృతి, సంప్రదాయాలను చిన్నతనం నుంచే పిల్లలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ వేడుకలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బుడిబుడి అడుగులతో కృష్ణుడు, రాధల రూపాల్లో మెరిసిపోయిన చిన్నారుల ఆటపాటలు, చిలిపి నవ్వులు కాలనీవాసులను, తల్లులను విశేషంగా అలరించాయి.?అనంతరం వేడుకల్లో పాల్గొన్న చిన్నారులకు తీపి పదార్థాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, విద్యార్థుల తల్లులు, ఆయా మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సహజ రత్నాలకు సరికొత్త సొబగులు







మలబార్ 'నైరా' కలెక్షన్ ఆవిష్కరణ

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి సెప్టెంబర్ 4:

సహజ రత్నాల ఆభరణాలకు ఆధునిక రూపాన్ని అందిస్తూ మలబార్ గోల్డ్ డైమండ్స్ 'నైరా' పేరుతో సరికొత్త సహజ రత్నాల ఆభరణాల కలెక్షన్‌ను ఆవిష్కరించింది. ప్రముఖ నటి, మోడల్ శ్రీనిధి శెట్టి ఈ కలెక్షన్‌కు ముఖచిత్రంగా వ్యవహరిస్తున్నారు. 'నైరా' కలెక్షన్ ఆవిష్కరణతో పాటు సంస్థ నిర్వహిస్తున్న జెమ్‌స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రకృతి ప్రసాదించిన అరుదైన రత్నాల సహజ సౌందర్యానికి సంప్రదాయ ఆభరణాల తయారీ నైపుణ్యాన్ని జోడించి 'నైరా' కలెక్షన్‌ను రూపొందించినట్లు సంస్థ తెలిపింది. బంగారంతో తయారు చేసి, విలువైన సహజ రత్నాలతో పొదిగిన ఈ ఆభరణాల్లో సంప్రదాయ కళాత్మకతతో పాటు ఆధునిక డిజైన్ శైలిని మేళవించారు. కొత్తతరం వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ప్రత్యేక ఆకృతులు, క్లిష్టమైన పనితనంతో ఈ కలెక్షన్‌ను తీర్చిదిద్దారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో నిర్వహిస్తున్న జెమ్‌స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్‌లో భాగంగా ప్రత్యేకంగా ఎంపిక చేసిన సహజ రత్నాలు, అన్‌కట్ ఆభరణాలను వినియోగదారులకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా రత్నాలు, అన్‌కట్ ఆభరణాల తరుగు ఛార్జీలపై 25 శాతం వరకు తగ్గింపు కల్పిస్తున్నట్లు మలబార్ గోల్డ్ ఒ డైమండ్స్ ప్రకటించింది. ఈ ప్రత్యేక ఆఫర్ సెప్టెంబర్ 14, 2026 వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎం.పీ. అహ్మద్ మాట్లాడుతూ.. రత్నాల ఆభరణాలు ప్రకృతి సౌందర్యం, హస్తకళా నైపుణ్యం, వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తాయని అన్నారు. సహజ రత్నాలను సరికొత్త డిజైన్, అత్యున్నత పనితనంతో వినియోగదారులకు అందించాలనే ఉద్దేశంతో 'నైరా' కలెక్షన్‌ను రూపొందించినట్లు తెలిపారు. నాణ్యత, పారదర్శకత, విశ్వసనీయమైన కొనుగోలు ప్రమాణాలకు సంస్థ ఎప్పటికీ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. 'జెమ్‌స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్' ద్వారా సహజ రత్నాల ప్రత్యేకతను వినియోగదారులకు మరింత చేరువ చేయడంతో పాటు, రత్నాల ఆభరణాల ప్రపంచాన్ని తెలుసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు సంస్థ వెల్లడించింది.

# తెలంగాణ ఉద్యమ నేత , తెలంగాణ సాధకులు, కేసిఆర్ అసెంబ్లీకి వస్తే తట్టుకోలేరు.

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం, డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం.

తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 4
సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా ,సంగారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఇప్పుడు అమలులో మాట మార్చడం విడ్డూరంగా ఉంది అని పట్నం మాణిక్యం అన్నారు.
వృద్ధులకు రూపాయలు 4,000.వేల పింఛన్ హామీ ఏమైంది అన్నారు. మహిళలకు రూపాయలు 2,500 ఎందుకు ఇవ్వలేదు ఇవ్వడం లేదన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు నెలకు రూపాయలు 2,500 ఆర్థిక సాయం అందిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చి తుంగలో తొక్కిందన్నారు. వికలాంగులకు రూపాలు 6,000 పింఛన్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ అమలు నెరవేర్చలేదు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఒక మాట, మాట మార్చడం కాంగ్రెస్ పార్టీకి అలవాటే అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హామీలను పక్కన పెట్టడం సరికాదని పట్నం మాణిక్యం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బి ఆర్ ఎస్ అధిష్ఠానం పిలుపుమేరకు ఈరోజు సంగారెడ్డి పట్టణంలోని, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం 1,000. రోజుల విఫల హామీల అమలులో వైఫల్యాలకు వ్యతిరేకంగా సంగారెడ్డి బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి శాసనసభ్యులు



చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్నం మాణిక్యం డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ పాల్గొని మాట్లాడారు. సంగారెడ్డి నియోజకవర్గం రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు, సంగారెడ్డి నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లోనే పురుడు పోసిన 108 సిబ్బంది: పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన తల్లి...

మధిర ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 04
తెలుగు జ్యోతి ప్రతినిధి;



మధిర మండలం మహదేవపురం గ్రామానికి చెందిన 25 సంవత్సరాల జె.శరణ్య అనే గర్భిణికి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే 108 సిబ్బంది గ్రామానికి చేరుకుని, బాధితురాలిని ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్స్‌లోకి ఎక్కించారు.?ఆసుపత్రికి బయలుదేరే క్రమంలో ఇంటి వద్దనే శరణ్యకు నొప్పులు తీవ్రమవ్వడంతో పరిస్థితిని గమనించిన ఈఎంటి చెరుకుపల్లి విజయ్ భాస్కర్ సమయస్ఫూర్తితో వ్యవహరించారు. పైలట్ కే.మణి కుమార్ సహకారంతో అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవం పూర్తి చేశారు. శరణ్య పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. సమయానుకూలంగా స్పందించి తల్లి, బిడ్డల ప్రాణాలను కాపాడిన 108 ఈఎంటి విజయ్ భాస్కర్, పైలట్ మణికుమార్‌లను గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని సిబ్బంది తెలిపారు.

## చింతకానిలో వైభవంగా ఎక్సైజ్ ఎస్సై పొన్నగంటి ఉపేందర్ వివాహం:



హాజరై శుభాకాంక్షలు తెలిపిన మిత్రబృందం...

చింతకాని ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 04 తెలుగు జ్యోతి ప్రతినిధి;

మండల పరిధిలో ఎక్సైజ్ ఎస్సై పొన్నగంటి ఉపేందర్ - మాధురిల వివాహ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు పెద్ద సంఖ్యలో బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ప్రత్యేకంగా ఎస్సై ఉపేందర్ స్నేహితుల బృందం కళ్యాణ వేదికను సందర్శించి, కొత్త దంపతులకు పూలమాలలు, జ్ఞాపికలతో శుభాకాంక్షలు తెలిపారు. వారి భావి జీవితం సంతోషకరంగా, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో గణపారపు మురళి ముదిరాజ్, కొప్పుల నరేష్, పానకాల నరేష్, పొన్నం రంజిత్, వినోద్, రాంబాబు, వెంకటేష్, బద్రి తదితర మిత్రులు పాల్గొని సందడి చేశారు.


## కాంగ్రెస్ ప్రభుత్వం 1,000. రోజుల విఫల పాలన నిరసిస్తూ నిరసన ర్యాలీ.

తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 4 సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1,000. రోజుల విఫల పాలనను నిరసిస్తూ తేదీ 05బి 09 బి26 న బి ఆర్ ఎస్ యూత్, విద్యార్థుల ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో ర్యాలీ నిర్వహించబడును. సంగారెడ్డి పట్టణం( ఐ టి ఐ నుండి కలెక్టర్) వరకు ఉదయం సమయం 9,00. గంటల నుంచి ప్రారంభమవుతుందని తెలియజేశారు.

**ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొంటారు.**

బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీ రామారావు వారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తెలిపారు. కావున సంగారెడ్డి నియోజకవర్గ బి.ఆర్.ఎస్, విద్యార్థిని, విద్యార్థులు, పార్టీ యువ నాయకులు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు హాజరుకావాలని తెలియజేశారు.



# కెసిఆర్ అసెంబ్లీకి వస్తే తట్టుకోలేరు.

మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ సభలో అడుగుపెడితే ముఖ్యమంత్రికి ,మంత్రులకు ముచ్చెమటలు.
వృద్ధులు, మహిళలు, వికలాంగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?
వృద్ధులకు రూపాలు 4000 పింఛన్ ఆమె ఏమైంది?
మహిళలకు రూపాయలు 2,500 ఎక్కడ?
వికలాంగులకు రూ లు, 6,000 రూపాయల పింఛన్ హామీ ఏమైంది?
ఎన్నికలకు ముందు ఒక మాట అధికారంలోకి వచ్చాక మరో మాట?
ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం.. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.
ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తాం.
డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం.
సంగారెడ్డిలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా.

తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 4 సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి న్యూస్.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ఆ హామీల అమలులో మాటలు కోటలు దాటుతున్నాయి. చేతలు గడప దాటడం లేదు. అన్న చందంగా వ్యవహరిస్తుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ విమర్శించారు. వృద్ధులు, మహిళలు, వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు, సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నిరసన ధర్నా నిర్వహించింది.

**కెసిఆర్ వస్తే రేవంతు తట్టుకోలేరు...**

అసెంబ్లీలో బి ఆర్ ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగుపెడితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పలేని పరిస్థితి వస్తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే హరీష్ రావు, కేటీఆర్, మాజీ మంత్రులు సభలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటేనే ముఖ్యమంత్రి మంత్రులు నోట్లో నాలుక లేనట్లుగా సమాధానం కోసం తడబడుతున్నారని ఎద్దేవా చేశారు.
చెప్పేది శ్రీరంగనీతులు, చేసేది తలకిందుల పనులు, అన్నట్లుగా కాంగ్రెస్ పాలన సాగుతుందని విమర్శించారు. ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా ఎదురుదాడికి దిగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు చింతా ప్రభాకర్.

**వృద్ధులకు రూపాయలు నాలుగువేల పింఛన్ హామీ ఏమైంది,?**

ఎన్నికల సమయంలో వృద్ధులకు నెలకు రూపాయలు నాలుగువేల పింఛన్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని బిఆర్ఎస్ నాయకులు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా వృద్ధులను నిరాశకు గురి చేస్తుందని ఆరోపించారు. మాట ఇచ్చి మడమ తిప్పడం, ప్రజలకు ఆమోదయోగ్యం కాదు, అని పేర్కొంటూ వృద్ధులకు ఇచ్చిన ఆమెని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**పట్నం మాణిక్యం డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ మాట్లాడుతూ**

మహిళలకు రూపాయలు 2,500 ఎక్కడ అని ప్రశ్నించారు? మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు నెలకు రూపాయలు 2,500 ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చింది అని గుర్తు చేశారు.

**మహిళలకు నెలల రూపాయలు 2,500 అందిస్తామన్న హామీని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు?**

ఆడబిడ్డల ఓట్లతో అధికారంలోకి వచ్చి ఆడబిడ్డలకే ఇచ్చిన మాటను మర్చిపోతే ప్రజలు చూస్తూ ఊరుకోరు అని హెచ్చరించారు. వికలాంగులకు రూపాయలు ,6,000 పింఛన్ ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. హామీలను అమలు చేయకుండా వికలాంగులను నిర్లక్ష్యం చేస్తున్నారని సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ ఆరోపించారు. వికలాంగులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఇచ్చిన హామీను వెంటనే అమలు చేయాలని సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ డిమాండ్ చేశారు.

**ఎన్నికల ముందు ఒక మాట అధికారంలోకి వచ్చాక మరో మాట?**

అధికారంలోకి వచ్చాక హామీలను పక్కన పెట్టడం సరి కాదని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్, పట్నం మాణిక్యం డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్, మామిళ్ళ రాజేందర్ టీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కాసాలా బుచ్చిరెడ్డి సీడీసీ మాజీ చైర్మన్, చింత సాయినాథ్ రాష్ట్ర యువ నాయకులు, డాక్టర్ శ్రీహరి జిల్లా నాయకులు, మందుల వరలక్ష్మి రాష్ట్ర నాయకురాలు, డీ ప్రేమానందం రాష్ట్ర నాయకులు, ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ విజిలెన్స్ కమిషన్ మాజీ డైరెక్టర్, జుబేదా బేగం వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, ఏం విటల్, చక్రపాణి, మధుసూదన్ రెడ్డి, ఆంజనేయులు, పి గోవర్ధన్ రెడ్డి, చింతకుంట మల్ల గౌడ్, శ్రావణ్ రెడ్డి, కసిని శ్రీకాంత్, విష్ణు, వినోద్ నాయక్, శ్రీధర్ రెడ్డి ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు ,మాజీ సర్పంచ్ లు, సంగారెడ్డి నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# ప్రజాపాలనపై బీఆర్ఎస్ సమరభేరి

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనపై నందిగామలో భారీ నిరసన
ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైంది: మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్

షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 4 (తెలుగు జ్యోతి):

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో ఆ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నందిగామ మండల కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. నందిగామ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. హామీల అమలులో కాంగ్రెస్ విఫలం ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ముఖ్యంగా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. నిరుద్యోగ భృతి అమలు చేయడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైం దని అన్నారు.ప్రజా సంక్షేమం కోసం ఎన్నికల సమయం లో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా విధానంలో స్పష్టమైన వైఫల్యం కనిపిస్తోందని, రాష్ట్రంలో ప్రజలకు ఆశించిన స్థాయిలో పాలన అందడం లేదని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ నాయకులు అనవసర రాజకీయాలకు పాల్పడుతున్నారని అంజయ్య యాదవ్ విమర్శించారు. ప్రజలు, యువత ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించడమే బీఆర్ఎస్ లక్ష్యమని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో బీఆర్ఎస్ పార్టీ త్వరలోనే తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్ పాలనలో ప్రజలు నరకం చూస్తున్నారు**

బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. నిరుద్యోగులు, రైతులు, మహిళలు, యువత, పేదలు ప్రభుత్వ హామీల అమలు కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా పోరాటాలు







నిర్వహిస్తుందని నాయకులు తెలిపారు. భారీగా పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, కొత్తూరు మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, చేగూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ళ విట్టల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రాంబుల్ నాయక్, బండోనిగూడ గ్రామ సర్పంచ్ జెట్ట కుమార్ కుర్మా, మోత్కుల గూడ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్, అంతిరెడ్డిగూడ గ్రామ సర్పంచ్ గడ్డం మంజుల యాదగిరి, నర్సప్పగూడ సర్పంచ్ రాజేశ్వరి శ్రీనివాస్, మేకగూడ గ్రామ సర్పంచ్ రాజు నాయక్, టీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్





పాల్గొన్నారు.అలాగే నందిగామ మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, ఈదులపల్లి మాజీ సర్పంచ్ శ్రావణ్ పట్వారి, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ గోవింద అశోక్, బుగ్గోనీగూడ గ్రామ మాజీ సర్పంచ్ బండి నీలమ్మ రాజు ముదిరాజ్, కొత్తూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, కోస్గి శ్రీనివాస్, సోమ్లా నాయక్, కొత్తూరు మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధ కృష్ణ గౌడ్, చేగుర్ మాజీ సింగిల్ విండో డైరెక్టర్లు బండి మల్లేష్, జాలగూడెం సామలయ్య, అంతిరెడ్డిగూడ మాజీ ఉపసర్పంచ్ కుమార్ గౌడ్, రంగాపూర్ టీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఆంజనేయులు, చేగూర్ టీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బంటారం మల్లేష్ గౌడ్, చేగూర్ వార్డు సభ్యుడు పబ్బే శేఖర్, నందిగామ మండల టీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నరసింహ, చేగూర్ ఉమ్మడి గ్రామం టిఆర్ఎస్ పార్టీ నాయకులు రెడ్డమ్మని శేఖర్, పెట్రోల్ బంక్ రమేష్, జంగయ్య, శ్రీను యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతల నిరసన...సినీ ఫక్కీలో పోలీసుల చేసింగ్

**బాలానగర్, సెప్టెంబర్ 04 (తెలుగు జ్యోతి) :**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ డివిజన్ కు వస్తున్నాడని తెలుసుకున్న బాలానగర్ కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్ర స్థాయిలో అడ్డుకునే ప్రయత్నం చేశారు. కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శివ కుమార్ గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పులి శ్రీకాంత్ పటేల్ తదితరులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలను బాలానగర్ పోలీసులు తీవ్రంగా అడ్డుకున్నారు. బీబీఆర్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రాఘవేంద్ర టిఫిన్ సెంటర్ లో కాంగ్రెస్ నేతలు పెద్దమొత్తంలో గుమిగూడారని విషయం తెలుసుకున్న



బాలానగర్ సీఐ ప్రశాంత్ సిబ్బందితో కలిసి టిఫిన్ సెంటర్ కు చేరుకుని కాంగ్రెస్ నేతలపై నిఘా పెట్టారు. రాజుకాలనీలోని పీజేఆర్ విగ్రహం వద్దకు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వస్తున్నడని సమాచారం అందడంతో కాంగ్రెస్ పార్టీ నేతలు ఒక్కసారిగా బయటకు వచ్చారు. అడ్డుకోబోయిన సిఐ ప్రశాంత్ ను నుక్కుంటూ వెళ్ళిపోయారు. పులి శివ కుమార్ గౌడ్, యుగంధర్ రెడ్డి, పులి శ్రీకాంత్ పటేల్ తదితర కాంగ్రెస్ నేతలు రోడ్డు మీదకు పరిగెత్తారు. వీళ్లను చూసి సిఐ ప్రశాంత్ సైతం రోడ్డు మీద పరిగెత్తుకుంటూ కాంగ్రెస్ నేతలను చెస్ చేశాడు. పరుగో పరుగో అంటూ నేతల వెనుక పోలీసులు పరుగెత్తారు. చివరకు కాంగ్రెస్ నేతలను పీజేఆర్ విగ్రహం వద్ద పట్టుకున్నారు. నేతలు ఎంతకు ససేమిరా అంటూ భీష్మించుకుని మళ్ళీ పరుగెత్తె ప్రయత్నం చేశారు. సుమారు పదిహేను నిమిషాల పాటు వాగ్వాదం జరిగింది. చివరకు కాంగ్రెస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని బాలానగర్ పోలీసు స్టేషన్ కు తరలించారు.

## అర్ధరాత్రి ఓ 112 కాల్.. దారి మధ్యలో ఆగిన దారుణం!

**అనుమానాస్పదంగా బాలికను తీసుకెళ్తుండగా పోలీసులకు సమాచారం.. ఇద్దరు అరెస్ట్**

**రామచంద్రాపురం, సెప్టెంబర్ 4: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్**

అర్ధరాత్రి వేళ రోడ్డుపై అనుమానాస్పదంగా కనిపించిన ఓ బాలిక.. ఆమె వెంట ఇద్దరు వ్యక్తులు.. స్థానికులకు కలిగిన అనుమానం.. చివరకు 112కు వెళ్లిన ఒక్క ఫోన్‌కాల్ ఓ ఘటనను వెలుగులోకి తెచ్చింది. రామచంద్రాపురంలో చోటుచేసుకున్న ఈ వ్యవహారం కలకలం రేపింది.గురువారం అర్ధరాత్రి 1.50 గంటల సమయంలో రామచంద్రాపురం ప్రాంతానికి చెందిన కొందరు స్థానికులు 112కు సమాచారం అందించారు. ఓ బాలికను ఇద్దరు వ్యక్తులు మోటార్‌సైకిల్‌పై తీసుకెళ్తున్నారని వారు తెలిపారు. సమాచారం అందుకున్న రామచంద్రాపురం పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు.అక్కడ బాలికను పోలీసులు విచారించగా.. ఆమె తెలిపిన వివరాలతో ఘటన మరో మలుపు తిరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. లింగంపల్లి వద్ద రాజు అనే ఆటో డ్రైవర్ ఆమెను ఆటోలో ఎక్కించుకుని ఇస్నాపూర్‌కు తీసుకెళ్లినట్లు బాలిక తెలిపింది. అక్కడ తన స్నేహితుడు బలరాం ఉన్న గదికి తీసుకెళ్లారని, అక్కడ తన పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆమె ఆరోపించింది. అనంతరం బలరాం కూడా అక్కడికి వచ్చి తనతో అసభ్యంగా ప్రవర్తించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.ఆ తర్వాత ఇద్దరూ ఆమెను ద్విచక్రవాహనంపై తీసుకుని చందానగర్ వైపు వెళ్తుండగా.. మార్గమధ్యలో స్థానికులకు అనుమానం రావడం, వారు పోలీసులకు సమాచారం అందించడంతో వ్యవహారం వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

**112 కాల్‌తో కదిలిన పోలీసులు**

సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన రామచంద్రాపురం పోలీసులు బాలికను రక్షించి, ఆమె ఫిర్యాదు ఆధారంగా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**ఇప్పటికే మరో కేసు..**

ఈ ఘటనలో బాధితురాలి తల్లి గతంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు చందానగర్ పోలీస్‌స్టేషన్‌లో అత్యాచారానికి సంబంధించిన కేసు నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. బాధితురాలు గత ఏడాది కాలంగా తుక్కుగూడలోని ప్రజ్వల హోమ్స్‌లో ఉంటున్నట్లు, ఆగస్టు 26న అక్కడి నుంచి ఇంటికి వచ్చినట్లు తెలిపారు. ఒకవైపు గత కేసు దర్యాప్తు కొనసాగుతుండగానే.. మరో ఘటనలో అదే బాలిక పోలీసుల దృష్టికి రావడంతో వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత ఘటనపై పూర్తి వివరాలను దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

## ఎస్ పిటియు జర్నలిజం విద్యార్థుల గురుదక్షిణ పుస్తకావిష్కరణ నేడు..

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 04 (తెలుగు జ్యోతి) :**

సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో రూపొందిన గురుదక్షిణ కవితా సంకలనం పుస్తకావిష్కరణ సభ నేడు జరగనుంది. తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 60 మంది కవులు ఈ కవితా సంకలనంలో భాగస్వాములు అయ్యారు. గురువుల విశిష్టతను తెలియజేస్తూ అద్భుత కవితలను ఆవిష్కరించారు. అంజిబాబు ఫౌండేషన్ సహకారంతో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ బాచుపల్లి క్యాంపస్ లో ఈ పుస్తకావిష్కరణ జరగనుంది. వర్సిటీ వీసీ వెల్దండ నిత్యానందరావు విశిష్ట అతిథిగా విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు. రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు, జర్నలిజం విభాగాధిపతి బిహెచ్. పద్మప్రియ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. కొండూరి కోటిబాబు, నాగుల అంజిబాబు, ఎస్. కళ్యాణ్ దాస్ ఈ కవితా సంకలనానికి సంపాదకులుగా వ్యవహరించారు. పుస్తకావిష్కరణకు ముందు గురుపూజోత్సవం సందర్భంగా జర్నలిజం అధ్యాపకులను విద్యార్థులు ఈ సందర్భంగా సత్కరించనున్నారు.

## నందిగామలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు హాజరైన గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ



**షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 4 తెలుగు జ్యోతి**

నందిగామ మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కొమ్ము కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించిన చిన్నారులకు కొమ్ము కృష్ణ బహుమతులు అందజేసి అభినందించారు. శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు క్షామోని రామచంద్ర, శివ, అంజి, అగ్గి ప్రసాద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బిఆర్ఎస్ నిరసన కార్యక్రమం

**సోమాజిగూడ లోవంటావార్పు కార్యక్రమం నిర్వహించిన ఖైరతాబాద్ బిఆర్ఎస్ ఇంచార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి.**

**తెలుగు జ్యోతి సెప్టెంబర్ 4 ఖైరతాబాద్:**



1000 రోజుల కాంగ్రెస్ పాలనపై నిరసన ఖైరతాబాద్ నియోజకవర్గం రాజ్ భవన్ రోడ్ లో స్కోడ షోరూం సమీపంలో నిర్వహించిన వంటావార్పు కార్యక్రమంలో అన్ని డివిజన్ ల అధ్యక్షులు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, బి ఆర్ ఎస్ నాయకులు మరియు ముఖ్య అతిధి బీఆర్ఎస్ పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ మన్నె గోవర్ధన్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. 420 హామీలు, వివిధ డిక్లరేషన్లు, గ్యారంటీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు ఆ హామీలను విస్మరించిందని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ MGR గారు పలు అంశాలను ప్రస్తావించారు.

22-A నిషేధిత భూముల సమస్య పరిష్కారం ఏది?

మహిళలకు నెలకు 2,500 హామీ ఏమైంది?

**వృద్ధులు, వికలాంగులకు ఇచ్చిన హామీలు ఎక్కడ?**

కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల పరిస్థితి ఏమిటిమహిళలకు ఇస్తామన్న తులం బంగారం హామీ ఏమైంది విద్యార్థులకు ఇస్తామన్న స్కూటీలు ఎక్కడ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎందుకు ఆలస్యం అవుతోంది యువతకు హామీ ఇచ్చిన జాబ్ క్యాలెండర్ ఎక్కడ యూత్ డిక్లరేషన్‌ను ఎప్పుడు అమలు చేస్తారు అని MGR గారు ప్రశ్నించారు. "ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. ప్రజలకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలి. హామీల అమలులో వైఫల్యాన్ని ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. ఈ వంటావార్పు కార్యక్రమం లో హైదరాబాద్ గ్రంథాలయ మాజీ చైర్మన్ ప్రసన్న రామ్మూర్తి గారు, రోహిత్, శశిరాజ్, బిట్ల శ్రీనివాస్, రామ్ చందర్, రావుల విజయ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, సారంగా పాణి, నిశాంత్ ముదిరాజ్, గజ్జల ఆనంద్, మేఘన, శ్రీనివాస్ నాయుడు, నరసింహ, వెంకీ ముదిరాజ్, శ్రీనివాస్, విజయలక్ష్మి, ఆంజనేయులు, పాతర్ల నరసింహ, యూసుఫ్, మూర్తుజ, అయూబ్, నవీన్,



గణేష్, దన్ను రాజ్, శ్రీకాంత్, విశాల్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు

## కొత్తూరు కాంగ్రెస్ పార్టీ నూతన మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా జైపాల్ నాయక్, ఎన్నుకున్న మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి



**షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 4 (తెలుగు జ్యోతి):**

పార్టీ కోసం కష్టపడిన వారికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాల మేరకు, ఎల్లారం శేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో కొత్తూరు మండల ఎస్టీ సెల్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా జైపాల్ నాయక్, ఉపాధ్యక్షుడిగా వద్య నాయక్, ప్రధాన కార్యదర్శిగా పాత్లవత్ ప్రకాష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆంగోత్ శ్రీనివాస్, కార్యదర్శిగా జరుపుల రవి, సహాయ కార్యదర్శిగా సభావత్ లక్ష్మణ్, కోశాధికారిగా మూడవత్ మోహన్, ప్రచార కార్యదర్శిగా కొర్ర శ్రీనివాస్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా జైపాల్ నాయక్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి,కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, ఎస్ బి పల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, సర్పంచులు ఎర్రోళ్ల జగన్, బాసు నాయక్, గోవింద్ నాయక్, మాజీ సర్పంచ్ చిర్ర సాయిలు, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొంగల్లా హరినాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రవికుమార్ గుప్తా, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన గడ్డమీది బాలరాజు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 04 (తెలుగు జ్యోతి) :**



మేడ్చల్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా జగద్గిరిగుట్ట లోని సంస్కృతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డమీది బాలరాజు ఎంపికయ్యారు. ఉపాధ్యాయదినోత్సవ సందర్భంగా శనివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించనున్న కార్యక్రమంలో ఆయనను జిల్లా కలెక్టర్ సత్కరిస్తారు. 1999లో డిగ్రీ పూర్తి చేసిన వెంటనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని బౌరంపేట ఉన్నత పాఠశాలలో విద్యావాలంటర్ గా ఉపాధ్యాయ వృత్తిని చేపట్టారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ లో ఎంఎస్సి బోటనీ, బిఎడ్ పూర్తి చేశారు. కూకట్ పల్లి లో ఓ ప్రయివేట్ కాలేజీ లో బోటనీ లెక్షరర్ గా పనిచేశారు. అనంతరం బడుగు, బలహీన వర్గాల పిల్లలకు అత్యుత్తమ విద్యను అందించాలన్న లక్ష్యంతో జగద్గిరిగుట్ట రాజీవ్ గృహ కల్ప, కూన మహాలక్ష్మి నగర్ ప్రాంతం లో సంస్కృతి పాఠశాలను నెలకొల్పాడు. సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం అధికంగా ఉండే ఈ ప్రాంతం లో వారి పిల్లలకు తక్కువ ఫీజులకే విద్యను అందిస్తున్నాడు. అదే ప్రాంతం లో పలువురు నిరుద్యోగులకు ఉపాధిని కలిపించి ఆదర్శంగా నిలిచాడు. పాఠశాల ద్వారా పిల్లలకు విద్యను అందించడమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టారు. అంగన్వాడీ పిల్లలకు ఎప్పటికి అప్పుడు చేయూతనిస్తూ కుర్చీలను, వంట సామాగ్రిని అందజేసే కార్యక్రమం చేపట్టారు. సామాజిక బాధ్యతగా రాజీవ్ గృహకల్ప, కూన మహాలక్ష్మి నగర్ లలో ప్రతి ఏడాది ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి తన సేవా దృక్పధం చాటుకుంటున్నారు. ఈ క్రమంలో 2026 జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం తో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల పిల్లలకు ఉత్తమ విద్యను అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

## కొత్తూరులో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 4:**



తెలుగు జ్యోతి కొత్తూరు పురపాలక పరిధిలోని శ్రీ శివ మారుతి దేవాలయంలో శుక్రవారం స్వాధ్యాయ పరివార్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.సాయంత్రం నిర్వహించిన శ్రీకృష్ణుని శోభాయాత్రలో చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో పాల్గొని ఆకట్టుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారుల సాంస్కృతిక నృత్యాలు, ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించగా యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వాధ్యాయ పరివార్ సభ్యులు మాట్లాడుతూ శ్రీకృష్ణుడు భక్తులకు ఆధ్యాత్మిక మార్గాన్ని చూపిన మహనీయుడని తెలిపారు. భగవద్గీత ద్వారా మానవాళికి దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వారానికి కనీసం ఒక గంట దైవచింతనకు కేటాయిస్తే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జె. సుదర్శన్ గౌడ్, కొత్తూరు మాజీ ఎంపిటిసి నాగరాజు చారి, విష్ణు చారి, బాబూలాల్, అంజయ్య, ప్రేమ్ కుమార్, రాజు, వార్త రిపోర్టర్ విష్ణు కుమార్ గౌడ్, కృష్ణ, సురేందర్, సతీష్ కుమార్, శివకుమార్ చారి, తేజేశ్వర్, అఖిలేష్ గౌడ్, శ్రీశైలం, బాలరాజ్, సాయి, నాందు, తిను, సుదర్శన్ చారి తదితరులు పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# షాద్‌నగర్‌లో డ్రై బజార్ ప్రీమియం కార్ స్టూడియో ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

**షాద్‌నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 4 (తెలుగు జ్యోతి):**

యువత సంప్రదాయ ఆలోచనలకు పరిమితం కాకుండా ఆధునిక ఆలోచనలు, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని వ్యాపార రంగంలో రాణించాలని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ రెడ్డి అన్నారు. నూతన వ్యాపారాలను ప్రారంభించే యువతను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని మహబూబ్‌నగర్ రోడ్డులో అరవింద్ నూతనంగా ఏర్పాటు చేసిన డ్రై బజార్ ప్రీమియం కార్ స్టూడియో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్టూడియోను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టూడియోలో అందుబాటులో ఉన్న సేవలను ఆయన పరిశీలించారు. వాహనదారులకు నాణ్యమైన సేవలు అందించేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగించడం అభినందనీయమని అన్నారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం వాహనాల వినియోగం గణనీయంగా పెరిగిన నేపథ్యంలో వాహనాల నిర్వహణ, శుభ్రతకు ప్రజలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని




తెలిపారు. వాహనాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా, ఆకర్షణీయంగా ఉంచడం వల్ల వాటి నాణ్యతతో పాటు రీసేల్ విలువ కూడా పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. డ్రై బజార్ ప్రీమియం కార్ స్టూడియోలో వాహనాల ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్ క్లీనింగ్‌తో పాటు వాహనదారులకు అవసరమైన మరెన్నో ఆధునిక సేవలను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా తమలోని నైపుణ్యాలను గుర్తించి స్వయం ఉపాధి, వ్యాపార రంగాల వైపు అడుగులు వేయాలని ఆయన సూచించారు. వినియోగదారుల అవసరాలను గుర్తించి నాణ్యమైన సేవలను అందిస్తే



వ్యాపారంలో మంచి గుర్తింపు సాధించడంతో పాటు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నూతనంగా వ్యాపారాన్ని ప్రారంభించిన అరవింద్‌ను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అభినందించి, వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనిత రఘునాథ్ యాదవ్, పోమాల్‌పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు, కానుగు అనంతయ్య, చింటూ ప్రతాప్ రెడ్డి, నందకిషోర్, మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ మామిలపల్లి రాజు, బీఆర్ఎస్ యువ నాయకులు దినేష్ సాగర్, అన్వారీ రాజు, నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చింతకానిలో వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు: ఉత్సాహంగా 'ఉట్టి' కొట్టిన యువత!...

**చింతకాని ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 04 తెలుగు జ్యోతి ప్రతినిధి;**

చింతకాని గ్రామంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహం నడుమ ఘనంగా జరిగాయి. శ్రీ చెన్నకేశవ దేవస్థానం ఆధ్వర్యంలో స్థానిక రామాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ వేడుకలకు గ్రామస్థులు, యువకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. వేడుకల్లో భాగంగా ఉదయం రామాలయంలో శ్రీకృష్ణునికి అర్చకులు ఫణిహార శ్రీనివాసాచార్యులు, గోపికృష్ణాచార్యుల పర్యవేక్షణలో శోభాయమానంగా ప్రత్యేక పూజలు, దివ్యాలంకరణలు నిర్వహించారు. ఆబాలగోపాలాన్ని ఆకట్టుకున్న 'ఉట్టి మహోత్సవం' అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. సర్పంచ్ కిలారు మనోహర్ బాబు, చైర్మన్ యండపల్లి శ్రీనివాసరావు కలిసి కొబ్బరికాయ కొట్టి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. చింతకాని యువకులు పోటీపడి ఉట్టి కొట్టేందుకు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలో గెలుపొంది ఉట్టి కొట్టిన విజేతలకు నిర్వాహకులు ప్రత్యేక బహుమతులు అందజేసి అభినందించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో నాయకులు కోలా నాగేశ్వరరావు, కిలారు బాబురావు, జోగారావు, నారపోగు రామకృష్ణ, నాగార్జున,



వెంకటేశ్వర్లుతో పాటు పలువురు స్థానిక నాయకులు, యువకులు, గ్రామప్రజలు విశేష సంఖ్యలో పాల్గొని వేడుకను జయప్రదం చేశారు.

## బాలగోపాలుల సందడితో రైజ్ హారిజన్ కళకళ!







**అమీన్ పూర్‌లో వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు..**
**కృష్ణుడు, రాధ వేషధారణల్లో చిన్నారుల సందడి**

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 4: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్**

అమీన్ పూర్‌లోని బీరంగూడ రెణుకా ఎల్లమ్మ కాలనీలో గల రైజ్ హారిజన్ కమ్యూనిటీలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ వేడుకల్లో కమ్యూనిటీ సభ్యులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాల్లో సందడి చేశారు. శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. భజనలు, భక్తిగీతాలతో కమ్యూనిటీ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధమ్మ వేషధారణల్లో ముస్తాబై సందడి చేయడంతో వేడుకలకు మరింత కళ వచ్చింది. చిన్నారుల ముద్దుముద్దు వేషధారణలు, ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. వేడుకల్లో భాగంగా చిన్నారుల కోసం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించగా చిన్నారులు, కమ్యూనిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళల కోలాటాలు, చిన్నారుల ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా కమ్యూనిటీ సభ్యులు మాట్లాడుతూ.. శ్రీకృష్ణాష్టమి వేడుకలను ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు కమ్యూనిటీ సభ్యుల మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు చిన్నారులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పిస్తాయని తెలిపారు. వేడుకల విజయవంతమైన నిర్వహణలో రైజ్ హారిజన్ కమ్యూనిటీ అధ్యక్షులు అరవింద్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీధర్ కీలక పాత్ర పోషించారు. భక్తి, ఆనందోత్సాహాల నడుమ శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా ముగిశాయి.

# ఎన్నడూ లేని విధంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## యాదవల సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## యాదవల సంఘం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ...





**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:**

ఆమదాలవలస యాదవల సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా యాదవ సంఘం నాయకులు వేడుకలు నిర్వహించారు. అలాగే బ్రిడ్జి డౌన్ నుండి పెద్ద సంఖ్యలో శ్రీకృష్ణ బొమ్మతో బైక్ ర్యాలీతో ఆర్ అండ్ ఆర్ కాలనీ చేరుకున్నారు. ఆ గ్రామంలో కృష్ణాష్టమి సందర్భంగా ఉట్లు కొట్టే కార్యక్రమం యాదవ సంఘాలు నాయకులు, యువత గ్రామ ప్రజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి డాక్టర్ మరియు నాగల మురళి మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ సందర్భంగా దేశవ్యాప్తంగా ఆలయాల్లో ఉత్సాహకర వాతావరణం నెలకొంటుంది. జగన్నాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కృష్ణాష్టమి మరుసటి రోజున "ఉట్లు కొట్టడం" అనే కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమం శ్రీకృష్ణుడి బాల్య లీలలకు ప్రతీకగా భావిస్తారు. పురాణాల ప్రకారం, శ్రీకృష్ణుడు తన బాల్యంలో వెన్న దొంగిలించి తినడానికి, ఎత్తులో ఉన్న పెరుగు, వెన్న కుండలను పగలగొట్టేవాడని ప్రతీతి. ఈ సంఘటనలను గుర్తుచేసుకుంటూ, భక్తులు ఆలయ ప్రాంగణాలలో ఎత్తులో వేలాడదీసిన మట్టి పాత్రలలో (ఉట్లు) పెరుగు, వెన్న నింపి, వాటిని పగలగొట్టే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ వేడుకలను కృష్ణాష్టమి, గోకులాష్టమిగా దేశవ్యాప్తంగా భక్తులు జరుపుకుంటారు. పురాణాల ప్రకారం, ద్వాపరయుగంలో శ్రావణ మాసం బహుళ అష్టమి, రోహిణి నక్షత్రం సందర్భంగా కృష్ణుడు జన్మించాడు కృష్ణుడు యాదవ వంశంలో జన్మించాడని, యాదవరాజైన ఉగ్రసేన మహారాజు మనువడిగా పుట్టాడని తెలుస్తోంది కృష్ణుడు కారాగారంలో జన్మించినప్పటికీ, కంసుడు వంటి అనేక కష్టాలను ఎదుర్కొని, చివరికి కంసుడిని సంహరించాడని పురాణ గాథలు చెబుతున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి డాక్టర్,నాగల మురళి, ఏకల నాగేష్,కోరాడ రవి,పల్ల రవి,ఆవల అయ్యప్ప,పల్ల ఎర్ర నాయుడు, చీర అప్పలరాజు ,ముగడ శ్యాంసుందర్రావు ,ముద్దాడ రామచంద్రరావు మరియు ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చేగూర్‌లో ఘనంగా శ్రీ లక్ష్మి హెయిర్ ప్రారంభించిన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సర్పంచ్ మంకాల శ్రీశైలం ముదిరాజ్

**షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 4 (తెలుగు జ్యోతి):**

నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో యువకులు నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మి హెయిర్ సలోన్ను ఘనంగా ప్రారంభించారు. ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, చేగూర్ గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం ముదిరాజ్, ప్రారంభోత్సవంలో పాల్గొని సలోన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి రంగంలో రాణించేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. కష్టపడి పనిచేస్తే చిన్న వ్యాపారం కూడా మంచి ఆదాయ మార్గంగా మారుతుందని పేర్కొన్నారు. కొత్తగా ప్రారంభించిన శ్రీ లక్ష్మి హెయిర్ సలోన్ ప్రజలకు మెరుగైన సేవలు అందించి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బుగ్గొనిగూడ సర్పంచ్ బుగ్గ సాలయ్య, వెంకమ్మగూడ మాజీ సర్పంచ్ వీరేందర్




గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ అన్నారం నర్సింహ, చేగూర్ ఉప సర్పంచ్ ఆవుల మంద శివశంకర్, వార్డు సభ్యులు ఎం భాస్కర్ గౌడ్, మాన్క సురేష్ యాదవ్, సోలిపేట శ్రీను



గౌడ్, మొహమ్మద్ ఖాలేద్, పబ్బె ప్రవీణ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎర్రోళ్ల ప్రవీణ్, మంగలి నరేష్ నీరటి రవీందర్,, కట్న సురేందర్, జంగయ్య, బుయ్యని చందు, జగన్ గౌడ్, దాతగాళ్ల భాస్కర్, మల్లాపూర్ విజయ్, అశోక్ గౌడ్, చంటి, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ తండాలో ఘనంగా వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న కేశంపేట్ మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్

**షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 4 తెలుగు జ్యోతి**

ఫరూఖ్‌నగర్ మండలం మేళ్లగూడ గ్రామపంచాయతీ పరిధిలోని కాలనీ తండాలో వీరాంజనేయ స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేశంపేట్ మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, వీరాంజనేయ స్వామి విగ్రహాన్ని ఆలయానికి అందజేశారు. అనంతరం కేశంపేట్ మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, దేవాలయాలు భక్తి భావనలను పెంపొందించడంతో పాటు ప్రజలను ఐక్యం చేస్తాయని కేశంపేట్ మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు. దేవాలయ నిర్మాణానికి స్థలం విరాళంగా అందజేసిన ఇన్ముల్‌నర్వ సర్పంచ్ లలిత గోపాల్



నాయక్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మురళీధర్ రెడ్డి, ఎన్ఆర్ఐ నాయకులు గోగు వెంకటనారాయణ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పెంటనోళ్ల యాదగిరి, సర్పంచులు మంగ రవి నాయక్, లలిత గోపాల్ నాయక్, వేణుగోపాల్ చారి, మాజీ సర్పంచులు లచ్చు నాయక్, శ్రీనివాస్ యాదవ్, లక్ష్మణ్ నాయక్, జగన్, మాజీ ఎంపీటీసీ రవీందర్ నాయక్, నాయకులు పాపయ్య యాదవ్, నరసింహా యాదవ్,



ప్రేమ్ కుమార్, ఆంజనేయులు గౌడ్, యాదగిరి, రఘు నాయక్, పాండు నాయక్, పర్శ నాయక్, షకీల్, సలీం, కోట్య నాయక్, దొడ్డి రవి, జహంగీర్, శేఖర్, బాలరాజు, శ్రీరాములు, కృష్ణ, గుండు అశోక్, సంతోష్ నాయక్, రఘు గౌడ్, రవి నాయక్, అలాగే స్థానికులు వేణు నాయక్, సుభాష్, రమేష్, రాజు, వి. రాజు, వెంకటేష్, వినోద్, మోహన్, రవి తదితరులతో పాటు కాలనీ తండావాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అరికొంతం కృష్ణవేణి కి గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం.



కళాకారు రాలు గా సామాజిక కార్యకర్తగా సేవలందించిన అరికొంతం కృష్ణవేణి.

**తెలుగు జ్యోతి దినపత్రిక ప్రతినిధి.**

కరీంనగర్ జిల్లా , కరీంనగర్ టౌన్ కు చెందిన ప్రముఖ గాయకురాలు అరికొంతం కృష్ణవేణి కి అరుదైన గౌరవం లభించింది. గౌరవ డాక్టరేట్ అవార్డు పొందారు.

అరికొంతం కృష్ణవేణి కళ కారు రాలుగా, సామాజిక కార్యకర్తగా, మహిళల అక్షరాస్యత కోసం, మహిళల హక్కుల కోసం, మహిళల రక్షణ కోసం, కళాకారు రాలిగా సామాజిక చైతన్యం తీసుకురావడానికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వీరి సేవలను గుర్తించిన (స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఆఫ్ ఇండియా ఎన్జీవో ఆసియా వేదిక్ కల్చర్ రీసర్చ్ యూనివర్సిటీ) సంయుక్త



ఆధ్వర్యంలో హైదరాబాద్ కింగ్ కోటి తిలక్ రోడ్డు బొగ్గు కుంటలోని తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో వీరికి గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేశారు.

లయన్ డాక్టర్ ఆకుల రమేష్ స్ఫూర్తి సర్వీసెస్ సర్వీస్ సొసైటీ ఆఫ్ ఇండియా ఎన్జీవో సంస్థ చైర్మన్, మరియు కార్యదర్శి శెట్టి రవీందర్, డాక్టర్ గూడూరి చిన్నారెడ్డి, డాక్టర్ బి ప్రేమానందం, మరియు లయన్ పూర్తి సర్వీస్ సొసైటీ ఆఫ్ ఇండియా ఎన్జీవోస్ టీం సభ్యులు ,వీరు చేసిన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేశారు.

**గతంలో కూడా వీరికి నారీశక్తి అవార్డు ఇచ్చారు.**

వీరు చేసిన సామాజిక సేవలను గుర్తించి వారిని గౌరవ డాక్టరేట్ అవార్డుకు ఎంపిక చేసి గౌరవ డాక్టరేట్




అవార్డును ప్రకటించడం జరిగిందన్నారు. అరికొంతం శ్రీమతి కృష్ణవేణి మాట్లాడుతూ నేను చేసిన సామాజిక సేవలను గుర్తించి, మహిళా లభివృద్ధికి, వారి సంక్షేమానికి, సమాజంలో వారికి హక్కుల కోసం, వారి రక్షణ కోసం, కళాకారు రాలుగా, సామాజిక కార్యకర్తగా సేవలందించినందుకు, నన్ను గుర్తించి నాకు గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేసినందుకు , స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఆఫ్ ఇండియా( ఎన్ జి ఓ ఆసియా వేదిక్ కమిషనర్ రీసెర్చ్ చైర్మన్ కు మరియు వారి ప్రతినిధులకు) ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. ఇక మునుముందు కూడా నేను సామాజిక సేవ చేస్తానన్నారు.

# ఇన్ముల్ నర్వలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు హాజరైన మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్

**షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 4 తెలుగు జ్యోతి**

కొత్తూర్ మండలం ఇన్ముల్ నర్వ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు, యాదవ సంఘం సభ్యులకు శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యా లతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శ్రీ రాములు యాదవ్, తదితరులు, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు..



# స్వర్గీయ కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ 133వ జయంతి వేడుకలు



**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి సెప్టెంబర్ 4**

నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ మూడు కోతుల బొమ్మ చౌరస్తా తెలంగాణ దగ్గర హైదరాబాద్ నగర మొదటి మేయర్ స్వర్గీయ కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ 133వ జయంతి వేడుకలు అరిగే ముత్యాలు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ 1894 సెప్టెంబర్ 4వ తారీఖున ఒక పేద రైతు కుటుంబంలో ఔరంగాబాద్ లో జన్మించారని మొదట వారి ప్రస్తావనం ఒక పాత్రికేయుడిగా జీవనం సాగిస్తూ తర్వాత ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయ రంగంలో ప్రవేశించి హైదరాబాద్ మొట్టమొదటి మేయర్ గా అనేకమైన సేవలను అందించారు. కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ జీవిత ఆశయాలు నేటి యువతకు ఆదర్శమన్నారు. చరిత్రలో తనకంటూ ఒక ముద్ర వేసుకొని భావితరాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. వారు స్వాతంత్ర్య సమరయోధుడు, హైదరాబాదు మాజీ మేయరు, రచయిత, పాత్రికేయుడు, విద్యావేత్త. బహుముఖ ప్రజ్ఞాశీలి. ముదిరాజ్ సంఘపు స్థాపకుడు, వ్యవస్థాపక అధ్యక్షుడన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజు , మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్ ,సాంబశివరెడ్డి, పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ ఎల్లయ్య, జలగం చంద్రయ్య, ఆనంద్, సాయిలు, లలిత రెడ్డి, గౌస్, డి శ్రీను, గుప్తా, సిద్ధిలింగం, ఆంజనేయులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుపై భూసేకరణకు నోటిఫికేషన్ ఇచ్చాం బీఆర్ఎస్ నేతలపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘాటు వ్యాఖ్యలు





**షాద్‌నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 4 తెలుగు జ్యోతి**

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు చేపడుతున్న వంటావార్పు కార్యక్రమాలపై షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రోడ్లపై వంటావార్పులు చేస్తూ నిరసనలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు ముందుగా తమ పార్టీ అధినేత కేసీఆర్‌ను ప్రశ్నించాలని సూచించారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "మీకు కేసీఆర్‌తో మాట్లాడే దమ్ముందా? నేను మా సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడుతా.." అంటూ బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. ముఖ్యమంత్రిని ఎదిరించలేని వారు ఇప్పుడు ప్రజల ముందు పెద్ద మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. "నిజమైన ఫోర్ ట్వంటీ గాళ్లు బీఆర్ఎస్ నాయకులే" అని ఘాటు వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే.. పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇప్పుడు సిగ్గులేకుండా ఆందోళనలు చేయడం ఏమిటని ప్రశ్నించారు.

**లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుపై నోటిఫికేషన్**

లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఎమ్మెల్యే ఆరోపించారు. కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో కుర్చీ వేసుకుని కూర్చొని ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని చెప్పినా ఆచరణలో ముందుకు తీసుకెళ్లలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టు విషయంలో ముందడుగు వేసి భూసేకరణకు నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. ప్రతిష్టాత్మకమైన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను పూర్తి చేసి ప్రజలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో చేయలేని పనులను తమ ప్రభుత్వం ఒక్కొక్కటిగా పూర్తి చేస్తోందని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జే. సుదర్శన్ గౌడ్‌తో పాటు వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం:

**కమాన్ పూర్** క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని ఏరియా నాణ్యత విభాగాధిపతి యండి.ఆసిఫ్ యాసిన్ అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ ఒ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఓసీ-1, ఓసీ-2, ఏ.ఎల్.పి వివిధ విభాగాల క్రీడాకారుల మధ్య ఇంటర్ డిపార్టుమెంటల్ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఏరియా నాణ్యత విభాగాధిపతి యండి.ఆసిఫ్ యాసిన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**ఆకట్టుకున్న చిన్నారుల శ్రీకృష్ణ, గోపిక, రుక్మిణి వేషధారణలు**

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి సెప్టెంబర్ 4







నిజాంపేట సర్కిల్ 275వ డివిజన్ బండారి లేఅవుట్ శ్రీ దక్షిణముఖ అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో శ్రీ కృష్ణాష్టమి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించగా, చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపిక, రుక్మిణి తదితర వేషధారణల్లో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా బండారి లేఔట్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ, హిందూ సనాతన ధర్మంలో శ్రీకృష్ణుడి జీవితం, మహాభారతంలో ఆయన అందించిన ఉపదేశాలు మానవాళికి గొప్ప మార్గదర్శకాలని అన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లలను శ్రీకృష్ణుడు, గోపిక, రుక్మిణి వేషధారణల్లో తీసుకురావడం ద్వారా చిన్నారులకు మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను పరిచయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు అందించవచ్చని అన్నారు. పిల్లల్లో చిన్ననాటి నుంచే నైతిక విలువలు, ధర్మం పట్ల అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

అనంతరం శ్రీకృష్ణుడు, గోపిక, రుక్మిణి వేషధారణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులను ఎంపిక చేసి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అలాగే ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ దక్షిణముఖ అభయాంజనేయ స్వామి దేవాలయ అధ్యక్షులు వెంకట్రావు, ఉపాధ్యక్షులు సచిన్, కార్యదర్శి గౌతమ్, కోశాధికారి అమర్, పాండు, ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, భక్తులు, చిన్నారులు, మహిళలు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను విజయవంతం చేశారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు







**గోపనపల్లిలో ఇస్కాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి సెప్టెంబర్ 4:

నలగండ్ల డివిజన్ గోపనపల్లి గ్రామంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి తాజా మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి హాజరై శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ వాటి గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. శ్రీకృష్ణుడి జీవితం సత్యం, ధర్మం, ప్రేమ, భక్తికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు బోధించిన "కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన" అనే సందేశం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఫలితాన్ని ఆశించకుండా నిజాయితీగా తమ బాధ్యతలను నిర్వర్తిస్తే ఫలితం దానంతట అదే వస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణుడి బోధనలను జీవితంలో ఆచరిస్తూ ధర్మబద్ధంగా, నిజాయితీగా జీవించాలని సూచించారు. శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రమేష్, రంగస్వామి, రఘునాథ్ తదితరులతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కమలప్రసన్ననగర్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు







**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి సెప్టెంబర్ 4:

శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని కమలప్రసన్ననగర్ కాలనీలో ఉన్న ఇస్కాన్ ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ హాజరై శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం భూమిపై అవతరించిన అవతార పురుషుడు శ్రీకృష్ణ భగవానుడి జన్మదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాప్రతినిధులు, తాజా మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, పాత్రికేయ మిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు కూడా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కృష్ణ జన్మాష్టమి హిందూ సంప్రదాయంలో ఎంతో విశిష్టమైన పర్వదినమని, శ్రీమహావిష్ణువు ఎనిమిదో అవతారంగా భావించే శ్రీకృష్ణుడి జన్మదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటామని తెలిపారు. కృష్ణాష్టమిని జన్మాష్టమి, గోకులాష్టమి అనే పేర్లతో కూడా పిలుస్తారని పేర్కొన్నారు. శ్రీకృష్ణుడి ఆశీస్సులు, కృపాకటాక్షాలు ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయినేని చంద్రకాంత్‌రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎండీ ఇబ్రహీం, రాంచందర్, విద్య, కల్పన, ఏకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు







**శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి**

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి సెప్టెంబర్ 4

నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ శ్రీనివాస్ నగర్ శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను శ్రీ కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యాలు నెలకొనాలని స్వామివారిని ప్రార్థించారు. శ్రీకృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, భగవంతుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, మాజీ ఎంఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి, స్థానిక 276 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్ము వెంకటేశ్వరరెడ్డి, 275 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసు వరగాని, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడా శ్రీనివాస్, సురేంద్ర యాదవ్, ఆంజనేయ వర్మ, ఆలేటి శ్రీనివాస్, భాస్కర్ చారి, గంగుల అంజలి యాదవ్, గూడూరు మురళి కృష్ణ, ప్రశాంత్ రెడ్డి ,సాంబ, శివకుమార్ ,మహేష్ రెడ్డి, దాసరి మహేష్, శ్రీ కృష్ణ సేవా సమితి సభ్యులు, భక్తులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బుగ్గోనీగూడ ఉపసర్పంచ్ బుగ్గ అనిల్‌కు ఘన సన్మానం



**కాంగ్రెస్ యువజన తాలూకా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండాల అనిల్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు**

(షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 4 తెలుగు జ్యోతి)

నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలోని శిల్పా రెస్టారెంట్‌లో బుగ్గోనీగూడ గ్రామ ఉపసర్పంచ్ బుగ్గ అనిల్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ తాలూకా యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ గుండాల అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బుగ్గ అనిల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గుండాల అనిల్ శాలువాతో బుగ్గ అనిల్‌ను ఘనంగా సన్మానించారు. బుగ్గ అనిల్ ప్రజలకు మరింత సేవలందిస్తూ మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించిన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి.




**డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి.**

తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 4 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో శ్రీకృష్ణ అష్టమి సందర్భంగా సంగారెడ్డి పట్టణం రామ్ మందిర్ లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరిగాయి . ఈ కార్యక్రమానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు హాజరై పాల్గొన్నారు. వారితోపాటు సంగారెడ్డి పట్టణ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ ప్రజలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు. పూజలు నిర్వహించి భక్తి పాటలు పాడుతూ భజనలు నిర్వహించినారు. తూర్పు జగ్గారెడ్డి సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ భగవంతుడి ఆశీస్సులు సంగారెడ్డి జిల్లా ప్రజల పైన, తెలంగాణ రాష్ట్ర ప్రజల పైన ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని, శ్రీ కృష్ణ భగవంతుని వేడుకున్నారు. సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పంటలు బాగా దిగుబడి రావాలని, ప్రజలందరూ ఎలాంటి సమస్యలకు గురికాకుండా భగవంతుడు దీవించి ఆశీర్వదించాలని , శ్రీకృష్ణుని ఆశీస్సులు దీవెనలు కృప ప్రజలందరి పైన ఉండాలని ప్రార్థించినారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులయిపోలా పాలన నిరసిస్తూ నిరసన ధర్నా చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు.

తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 4 సంగారెడ్డి ప్రతినిధి.






సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైనందున సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట తల్లి తెలంగాణ విగ్రహం ఆవరణలో నిరసన తెలియజేస్తూ ధర్నాలో పాల్గొన్న నాయకులు, చింత సాయినాథ్ రాష్ట్ర బిఆర్ఎస్ యువ నాయకులు, గోపులారం డి ప్రేమానందం రాష్ట్ర నాయకులు, ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ విజిలెన్స్ కమిషన్ మాజీ డైరెక్టర్, ఏం , విట్టల్ మండల పార్టీ అధ్యక్షులు, పట్టోళ్ల గోవర్ధన్ రెడ్డి మండల కార్యదర్శి ,మాజీ సర్పంచ్, వినోద్ కుమార్ నాయక్ సర్పంచ్, డి కృష్ణ సర్పంచ్, పి ప్రకాష్ మాజీ సర్పంచ్, కొండాపూర్ మాజీ సర్పంచ్ ఎండి రుక్మద్దీన్, మాజీ సర్పంచ్ సత్యానందం మాజీ సర్పంచ్, శ్యామ్ రావు మాజీ ఎంపీటీసీ సభ్యులు, గారకుర్తి మొగులయ్య మాజీ సర్పంచ్, రామచందర్ మాజీ సర్పంచ్, అరవింద్ రెడ్డి మాజీ సర్పంచ్, నరేందర్ ఏఎంసీ మాజీ డైరెక్టర్, బి ఆర్ ఎస్ నాయకులు గంగారం రవీందర్, డి బుచ్చయ్య నాయకులు, కొండాపూర్ మండలం సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, కొండాపూర్ మండల కార్యవర్గం సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, కొండాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, కొండాపూర్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యను తొలగిస్తే ఊరుకునేది లేదు: కవిత





**ఇంటర్ విద్య బలంగా ఉంది..**
**దాని జోలికి వెళ్లొద్దు**
**సీఎం ప్రకటనలు చూస్తుంటే తుగ్లక్ కూడా సిగ్గుపడతాడు**
**ఇంటర్ విధానం రద్దు అంటే కొరివితో తలగొక్కున్నట్టే**

తెలుగుజ్యోతి హైదరాబాద్ సెప్టెంబర్ 4:
ఇంటర్మీడియేట్ విద్యా విధానాన్ని తొలగించాలన్న ఆలోచనను తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్రంగా వ్యతిరేకించారు. మెడకాయ మీద తలకాయ ఉన్నవారు ఎవరూ ఇంటర్ విద్యను తీసేయాలని అనుకోరని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఇంటర్ విద్య జేఏసీ ఆధ్వర్యంలో నాంపల్లిలోని మీడియా అకాడమీలో శుక్రవారం నిర్వహించిన 'సేవ్ ఇంటర్ ఎడ్యుకేషన్ జంగ్ సైరన్' సమావేశంలో ఆమె మాట్లాడారు.
దేశంలోనే తెలంగాణ ఇంటర్ విద్యా విధానం నంబర్ వన్‌గా ఉందని కవిత పేర్కొన్నారు. బలంగా ఉన్న ఇంటర్ బోర్డును తొలగించాలని చూడటం కొరివితో తలగొక్కున్నట్టేనని విమర్శించారు. ఇంటర్ విద్యను రద్దు చేసే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని స్పష్టం చేశారు.

**తుగ్లక్ కూడా సిగ్గుపడతాడు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటర్ విద్యపై చేస్తున్న ప్రకటనలు చూస్తుంటే తుగ్లక్ కూడా సిగ్గుపడతాడని కవిత ఎద్దేవా చేశారు. కీలకమైన విద్యా నిర్ణయాలు తీసుకునే ముందు మేధావులు, విద్యా నిపుణులు, సంబంధిత విషయ నిపుణులతో చర్చించాలని సూచించారు. ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటే చివరకు అవి బెడిసికొట్టే ప్రమాదం ఉందన్నారు.ఒక సమావేశంలో ఈ ఏడాది నుంచి ఇంటర్ అడ్మిషన్లు ఉండవని సీఎం ప్రకటించిన తర్వాత, రెండు రోజులకే ఇంటర్ బోర్డు అడ్మిషన్ల ప్రక్రియను ప్రకటించిందని కవిత గుర్తుచేశారు. దీన్నిబట్టి ముఖ్యమంత్రి మాటకు ఎంత విలువ ఉందో అర్థం చేసుకోవచ్చని వ్యాఖ్యానించారు. సీఎం పదవికి ఉన్న గౌరవాన్ని కాపాడుకోవాలని రేవంత్ రెడ్డికి సూచించారు.

**ఇంటర్ విద్యను మరింత బలోపేతం చేయాలి**

ఇంజనీరింగ్ విద్య వృథా అని, ఐటీఐ, పాలిటెక్నిక్ వంటి విద్యా విధానాలను తొలగిస్తామని సీఎం చెప్పడం సరికాదని కవిత అన్నారు. వైట్ కాలర్ ఉద్యోగాలను వదిలి బ్లూ కాలర్ ఉద్యోగాలు వెతుక్కోవాలని విద్యార్థులకు సూచించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ లక్ష్యం హిమాలయాలంత ఉన్నతంగా ఉండాలని, పాతాళం మాదిరిగా ఉండకూడదని అన్నారు. ఉద్యోగాలు చేసే వారిని మాత్రమే కాకుండా, ఇతరులకు ఉద్యోగాలు కల్పించే వ్యాపారవేత్తలను తయారు చేసే దిశగా ప్రభుత్వం పనిచేయాలని సూచించారు. ఇంటర్ విద్య బలంగా ఉండటం వల్లే ప్రపంచంలోని ప్రముఖ సంస్థల్లో పనిచేస్తున్న ఇంజనీర్లలో తెలుగువారి సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. ఇంటర్ విద్య ద్వారా ప్రయోజనం పొందిన వారిలో తాను కూడా ఒకరినని కవిత తెలిపారు.

**ఉచిత విద్య, వైద్యం సాధ్యమే**

విద్యా కమిషన్ పేరుతో ప్రభుత్వం మూడేళ్ల సమయం వృథా చేసిందని కవిత విమర్శించారు. కమిషన్ సూచనల్లో పరీక్షించి, శిక్షణ పొంది, విఫలమైన విధానాలు కూడా ఉన్నాయని, వాటిని ప్రభుత్వం పట్టించుకో లేదన్నారు. ఇప్పుడు మరో కమిషన్ పేరుతో మరింత సమయం వృథా చేస్తున్నారని ఆరోపించారు.
రాష్ట్ర ప్రభుత్వానికి ఇంకా రెండేళ్ల సమయం మాత్రమే ఉందని, కమిషన్ నివేదిక ఎప్పుడు వస్తుంది? దాన్ని ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందించాలన్నది తమ సంకల్పమని చెప్పారు. రాష్ట్రానికి ఏటా వస్తున్న సుమారు రూ.2 లక్షల కోట్ల ఆదాయంలో లక్ష కోట్లను విద్య, వైద్యం కోసం కేటాయిస్తే ఉచిత విద్య, వైద్యం అందించడం సాధ్యమేనని కవిత పేర్కొన్నారు. రాజకీయ సంకల్పం ఉంటే ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందించవచ్చని ఆమె స్పష్టం చేశారు.

# తొర్రూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 6న ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరం

**తొర్రూరు** : తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని లయన్స్ భవన్ లో తొర్రూర్ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన హైదరాబాద్ కు చెందిన ప్రముఖ క్యాన్సర్ వైద్యశాల బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ , రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సహకారంతో డాక్టర్ నాళ్ల ప్రత్యూష పర్యవేక్షణలోఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తొర్రూరు లయన్స్ క్లబ్ ప్రతినిధి, తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం తొర్రూరు మండలశాఖ అసోసియేట్ అధ్యక్షుడు మన్నూరు కోటయ్య, ఒక పత్రికాప్రకటనలో తెలిపారు. డివిజన్ కేంద్రంలోని లయన్స్ భవన్ లో ఆదివారం ఉదయం పదిగంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ ఉచిత క్యాన్సర్ వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు . ఈ క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరంలో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, నోటి క్యాన్సర్ వ్యాధులకు ప్రముఖ వైద్య నిపుణులచే అత్యాధునిక వైద్య పరికరాలతో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు కోటయ్య ఈ ప్రకటనలో తెలిపారు. తొర్రూరు డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజలు ఈ క్యాన్సర్ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవాలని ఆయన కోరారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి తొర్రూరు మెడికల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అవసరమైన మందులు ఉచితంగా అందచేయను న్నట్లు కోటయ్య ఈ ప్రకటనలో తెలిపారు. ఈ క్యాన్సర్ నిర్ధారణ వైద్య వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి




వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ సుధాకర్ రెడ్డి, లైన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## బ్లీచింగ్ సరఫరా చేశారు... బిల్లుకు సున్నం పెట్టారు!

**బోనకల్ మేజర్ పంచాయతీలో రూ.1,02,500 బకాయిల బాగోతం?**

**మూడు నెలలుగా కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారంటూ సరఫరాదారు ఆవేదన**

**రికార్డులు బయటపెడితే అసలు నిజాలు తేలుతాయంటూ కిషోర్ డిమాండ్**

**భద్రాద్రి** బోనకల్ మేజర్ గ్రామపంచాయతీ అవసరాల కోసం బ్లీచింగ్ సున్నం సరఫరా చేశామని, ప్రతి విడత సరఫరాకు సంబంధించి కార్యాలయ సిబ్బంది సంతకాలు కూడా తీసుకున్నామని.. అయితే బిల్లులు చెల్లించే సమయానికి మాత్రం కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని ఆర్ఎస్ ఎంటర్‌ప్రైజెస్, ఖమ్మం ప్రతినిధి పి.కిషోర్ ఆరోపించారు. తనకు రావాల్సిన సుమారు రూ.1,02,500 బకాయిలను చెల్లించకుండా మూడు నెలలుగా జాప్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే.. 2024లో బోనకల్ మేజర్ గ్రామపంచాయతీకి బ్లీచింగ్ సున్నం సరఫరా చేసేందుకు అప్పటి కార్యదర్శి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో అంగీకారం కుదిరిందని కిషోర్ తెలిపారు. అందుకు అనుగుణంగా పలు దఫాలుగా బ్లీచింగ్ సున్నం సరఫరా చేశామని, సరఫరా చేసిన ప్రతిసారీ కార్యాలయ సిబ్బంది నుంచి స్వీకరణకు సంబంధించిన సంతకాలు తీసుకున్నామని పేర్కొన్నారు. అయితే సరఫరా చేసిన సామగ్రికి సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని గత మూడు నెలలుగా ప్రస్తుత కార్యదర్శిని కోరుతున్నప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదని కిషోర్ ఆరోపించారు. ఇప్పటికే సుమారు రెండేళ్లుగా బకాయిల కోసం ఎదురుచూస్తున్నామని, పలు గ్రామపంచాయతీలకు పెండింగ్ బిల్లులు

## కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాల అసత్య ప్రచారం

**కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్**

**కురవి:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కురవి మండల కేంద్రంలో బాలగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల్లో లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రాజకీయ విమర్శలు, అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. అధికారంలో ఉన్న సమయంలో ప్రజా సమస్యలను పట్టించుకోని వారు, ఇప్పుడు ప్రజల పక్షాన మాట్లాడుతున్నట్లు నటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెయ్యి రోజులలోనే రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ, 67 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, లక్షలాది నూతన రేషన్ కార్డుల మంజూరు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. వీటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందన్నారు.

**డోర్నకల్ నియోజకవర్గంలో అభివృద్ధికి కొత్త దిశ**

## ప్రజలే తగిన గుణపాఠం చెపుతారు

కరీంనగర్‌లో బీఆర్ఎస్ 'వంటా వార్పు' నిరసన..

మాజీ మంత్రి గంగుల కమలాకర్ ధ్వజం




**కరీంనగర్** : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట శుక్రవారం 'వంటా వార్పు' నిరసన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు మహిళల పక్షాన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ పోరాటాలను మరింత ఉధృతం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 1000 రోజుల కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

**గోదావరిఖని** : కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మహిళలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి విమర్శించారు. సెప్టెంబర్ 4న గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో వంట?వార్పు, మార్కండేయ కాలనీలోని లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల హామీలను గుర్తుచేస్తూ మహిళలకు ప్రతి నెలా ?2,500 ఆర్థిక సాయం, మహాలక్ష్మి పథకం కింద ?2,500, కళ్యాణలక్ష్మి పథకంతో తులం బంగారం, యువతులకు స్కూటీలు వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అలాగే మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు.?కల్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ ? పేద కుటుంబాల ఆడపిల్లల వివాహానికి ఆర్థిక సహాయం అందించి, తల్లిదండ్రులపై వివాహ భారం తగ్గించేందుకు తోడ్పడింది. ఆసరా పింఛన్లు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితరులకు నెలవారీ ఆర్థిక భరోసా కల్పించింది. కేసీఆర్ కిట్ గర్భిణులు, ప్రసవించిన తల్లులు, నవజాత శిశువుల కోసం నగదు ప్రోత్సాహంతో పాటు అవసరమైన వస్తువులు అందించే కార్యక్రమంగా అమలైంది. అమ్మ ఒడి గర్భిణులకు ప్రభుత్వ ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం, సురక్షిత ప్రసవాలను ప్రోత్సహించడం లక్ష్యంగా పనిచేసింది. వీణ/మహిళా స్వయం సహాయక సంఘాలకు మద్దతు మహిళలు సంఘాలుగా ఏర్పడి పొదుపు, రుణాలు, చిన్నతరహా ఉపాధి కార్యకలాపాల ద్వారా ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం సహకరించింది. షీ టీమ్స్ మహిళలు, యువతుల భద్రత కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి వేధింపులపై చర్యలకు ప్రాధాన్యం ఇచ్చారు.గురుకులాలు, విద్యా సదుపాయాలు బాలికలు, పేద విద్యార్థినులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు గురుకుల విద్యా వ్యవస్థను విస్తరించారు. మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారుగా కాకుండా, కుటుంబానికి ఆర్థిక బలంగా, సమాజంలో గౌరవంగా నిలబెట్టే దిశగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ సంక్షేమ పథకాలను అమలు చేశారని హరీష్ రెడ్డి తెలిపారు. మహిళలకు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సమరభేరి నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మూల విజయ రెడ్డి,తస్నీమ్ భాను, అనుముల కళావతి, పర్ష స్వాతి, బోడకుంట వెంకటలక్ష్మి, శాంతిలక్ష్మి, కృష్ణవేణి, రంగు దుర్గాప్రసాద్, కంకల దేవేందర్, బక్కి కిషన్, యువరాజ్ నేత, సార్ల ఉదయ్, ఎర్రవెల్లి శ్రీనివాసరావు, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిలో విషాదం



**విజయవాడ** : ఇంద్రకీలాద్రిపై విషాదం చోటుచేసుకుంది. కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చిన ఒక మహిళా భక్తురాలు తీవ్ర అస్వస్థతకు గురై మార్గంమధ్యలో మృతి చెందారు. కృష్ణా జిల్లా పెనమలూరు మండలం తాడిగడప గ్రామానికి చెందిన కె. పద్మ అనే 61 ఏళ్ల వృద్ధురాలు తన భర్త నాంచారయ్యతో కలిసి దుర్గమ్మ దర్శనం కోసం కొండపైకి వచ్చారు. ఆలయంలో దర్శనం పూర్తయిన అనంతరం, అన్నప్రసాదం స్వీకరించడం కోసం మహామండపం రెండో అంతస్తుకు వెళ్లేందుకు వారు లిఫ్ట్ వద్దకు చేరుకున్నారు.తమను రెండో అంతస్తులో దింపాలని కోరినప్పటికీ, లిఫ్ట్ సిబ్బంది వారిని గ్రౌండ్ ఫ్లోర్‌లోనే దింపి.. మెట్ల మార్గంలో పైకి వెళ్లాలని సూచించారు. దీంతో మెట్లు ఎక్కుతున్న క్రమంలో పద్మ తీవ్ర అస్వస్థతకు గురై ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. గమనించిన ఆలయ సిబ్బంది వెంటనే ఆమెను గ్రౌండ్ ఫ్లోర్‌కు తీసుకువచ్చి, దేవస్థానం అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించే యత్నం చేశారు. అయితే మార్గమధ్యలోనే ఆమె మృతిచెందడంతో దుర్గమ్మ సన్నిధిలో విషాదం నెలకొంది.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223